తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యాపేట   యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
03 మే 2026
పేజీలు : 8
Follow :

**'జనంసాక్షి' కథనానికి సత్వర స్పందన**

# బెల్ట్ షాపులపై సర్పంచ్ కొరడా

**బెల్ట్ షాపులు బంద్.. నిర్వహిస్తే రూ.25 వేల జరిమానా**


**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ కీలక తీర్మానం**

**మర్రిగూడ, మే 2 (జనంసాక్షి)**
'మర్రిగూడలో బెల్ట్ షాపుల రాజ్యం' అనే శీర్షికతో 'జనంసాక్షి'లో వెలువడిన కథనానికి మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ తక్షణమే స్పందించారు. మండల కేంద్రంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు.

**గ్రామపంచాయతీ సంచలన తీర్మానం**
శనివారం అత్యవసరంగా సమావేశమైన మర్రిగూడ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దీని ప్రకారం, మండల కేంద్రం పరిధిలో ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు తేలితే, నిర్వాహకులకు రూ. 25,000 జరిమానా విధించడంతో పాటు, పోలీస్, ఎక్సైజ్ శాఖలకు ఫిర్యాదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

**"బెల్ట్ షాపులు బంద్ చేయండి" - సర్పంచ్ ఆదేశం**
ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ, "మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశయాల మేరకు మర్రిగూడ మండల కేంద్రంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలిస్తున్నాం. కూలీల కష్టం తాగుడికే పోతోంది. ఇకపై ఇది సహించేది లేదు. మా పంచాయతీ తీర్మానం తు.చ. తప్పకుండా అమలు చేస్తాం. అవసరమైతే రాత్రి వేళల్లో నేనే స్వయంగా తనిఖీలు చేస్తా" అని హెచ్చరించారు. "అర్ధరాత్రి దాటినా మద్యం అమ్మకాలు జరగడం, యువత, కూలీలు రోడ్లపై పడిపోవడం చాలా బాధాకరం. మహిళలు, చిన్నారులు భయంతో బయటకు రాలేని పరిస్థితి ఉంది. ఇకపై మర్రిగూడలో బెల్ట్ షాపు అనే మాటే వినిపించకూడదు. వెంటనే అన్ని బెల్ట్ షాపులను స్వచ్ఛందంగా మూసివేయాలి. లేదంటే పంచాయతీ తీర్మానం ప్రకారం కఠిన చర్యలు తప్పవు" అని ఆమె స్పష్టం చేశారు.

**ప్రజల హర్షం:**
సర్పంచ్ తీసుకున్న సత్వర నిర్ణయంపై మహిళా సంఘాలు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "సర్పంచ్ స్పందించి తీర్మానం చేయడం అభినందనీయం. ఇలాంటి చిత్తశుద్ధి అధికారుల్లో కూడా ఉంటే మర్రిగూడ 'మద్యం అడ్డా'గా మారేది కాదు"


గ్రామ పంచాయితీ కార్యాలయం మర్రిగూడ


మర్రిగూడలో బెల్ట్ షాపుల రాజ్యం
అర్ధరాత్రి దాటినా ఆగని మద్యం దందా
జనంసాక్షి 29 Apr 2026 - Page 8

## ప్రజావాణి కార్యక్రమానికి మరో శ్రీకారం

○ప్రజా సమస్యల పరిష్కారానికి ఆర్డీవో కార్యాలయంలో హాజరుకానున్న డివిజన్ స్థాయి అధికారులు
○ఎస్.రమణారెడ్డి రాజస్వ మండల అధికారి,దేవరకొండ

**దేవరకొండ, మే 02 (జనంసాక్షి)**

గ్రామస్థాయి ప్రజల సమస్యల పరిష్కరించే దిశగా ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి విస్తరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని దేవరకొండ ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి తెలిపారు. ప్రజావాణిని, మరింత సమర్ధవంతంగా, క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఈనెల 4వ తేదీ నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒకటి గంటల వరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, తమ తమ శాఖల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


## కారు ఢీకొని వ్యక్తి మృతి

**బూర్గంపహాడ్ మే 02 (జనంసాక్షి)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కారు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని జింకలగూడెం సమీపంలో శనివారం జరిగింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన ధరావత్ కిషన్ (53) శనివారం ఉదయం జింకలగూడెం వైపు నడుచుకుంటూ వెళుతుండగా పాల్వంచ నుంచి వస్తున్న కారు జింకలగూడెం సమీపంలో వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కిషన్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతుని కుమారుడు చంటి ఫిర్యాదు మేరకు ఎస్ ఐ నాగభిక్షం కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాజకీయాలకు అడ్డాగా మారిన
# మర్రిగూడ మహిళా సమాఖ్య

**◆మహిళా సాధికారికతకు అడ్డుగా సిబ్బంది - ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు**
**◆యరగండ్లపల్లి నుంచి 2008-2026 వరకు ఒకే మహిళ ఏకచక్రాధిపత్యం?**
**◆నిధుల దుర్వినియోగం, డబుల్ జీతాల ఆరోపణలు  జిల్లా అధికారుల పర్యవేక్షణ శూన్యం**




**మర్రిగూడ, మే 2 (జనంసాక్షి)**
మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటైన మర్రిగూడ మండల మహిళా సమాఖ్య కాస్తా రాజకీయాలకు, వ్యక్తిగత ప్రయోజనాలకు అడ్డాగా మారిందనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యరగండ్లపల్లికి చెందిన బొజ్జ రమ్య రెడ్డి, 2008 నుంచి 2026 వరకు, అంటే 18 ఏళ్లుగా మహిళ సమాఖ్యలో (ఓబి) పదవిలో కొనసాగుతున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం రొటేషన్ పద్ధతిలో వాః లను మార్చాల్సి ఉండగా, సిబ్బంది అండదండలతో ఒకే వ్యక్తి పాతుకుపోయారని విమర్శలు ఉన్నాయి. సిబ్బంది ఏళ్ల తరబడి ఒకేచోట పనిచేయడంతో మండల మహిళా సమాఖ్య కమిటీలో తమకు అనుకూలంగా ఉన్న వారికే చోటు కల్పిస్తున్నారని, ఇతరులను ఉద్దేశ పూర్వకం గా దూరం పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**నిధుల దుర్వినియోగం:**
గత మూడు సంవత్సరాలుగా మార్కెటింగ్ కమిటీ నిధుల్లో భారీగా అవకతవకలు జరిగాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో లెక్కలు తేలడం లేదని సమాఖ్య సభ్యులు వాపోతున్నారు.జిల్లాలో ఎక్కడా లేని విధంగా మర్రిగూడలోనే కొంతమంది సిబ్బంది డబుల్ జీతాలు తీసుకుంటున్నారనే ఆరోపణ సంచలనం రేపుతోంది. "ఇది ఎవరి ఆశీస్సులతో జరుగుతోంది?" అని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

**"మహిళా సాధికారికత నీటి మూటే"**
మహిళలను చైతన్యపరచాల్సిన సిబ్బందే మా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. మీటింగ్‌లలో మాట్లాడనివ్వరు, మా అభిప్రాయాలకు విలువ లేదు. 'మేము చెప్పిందే వేదం' అనే ధోరణితో బెదిరిస్తున్నారు" అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని సమాఖ్య సభ్యురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా అధికారుల వైఫల్యం:
మర్రిగూడ సమాఖ్యపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా శూన్యంగా ఉందని విమర్శలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోయిన సిబ్బందిని బదిలీ చేయకపోవడం, నిధులపై ఆడిట్ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.
2008 నుంచి సమాఖ్యలో కొనసాగుతున్న వ్యక్తి వివరాలు, నిబంధనల ప్రకారం ఆమె కొనసాగే అర్హతపై విచారణ జరపాలి. గత 3 ఏళ్ల మార్కెటింగ్ కమిటీ నిధులపై స్వతంత్ర సంస్థతో ఆడిట్ నిర్వహించాలి. డబుల్ జీతాలు తీసుకుంటున్న సిబ్బందిపై చర్యలు తీసుకుని, రికవరీ చేయాలి. ఏళ్ల తరబడి ఒకేచోట పనిచేస్తున్న సిబ్బందిని తక్షణమే బదిలీ చేయాలి. వాః కమిటీని నిబంధనల ప్రకారం రొటేషన్ పద్ధతిలో పునర్నిర్మించాలి అని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.
"ప్రభుత్వం మహిళా సాధికారికత కోసం కోట్లు ఖర్చు చేస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో కొందరి స్వార్థం వల్ల ఆ లక్ష్యం నెరవేరడం లేదు. జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ప్రక్షాళన చేయాలి" అని మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం విజయవంతం

**మోత్కూరు మే 2 (జనంసాక్షి)**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతు సంక్షేమం, పింఛన్లు, విద్య, వైద్యం వంటి రంగాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రైతు సంక్షేమ శాఖ సభ్యులు చెవిటి వెంకన్న, మోత్కూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమా నర్సయ్యతో పాటు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 9 మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొని పథకాల అమలుపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సమావేశం ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# అడ్డగూడూరు మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు

**అడ్డగూడూర్/మే 02(జనంసాక్షి)**



అడ్డగూడూరు మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు గారికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఅఅ మెంబర్ శ్రీమతి తుప్పతి స్వప్న-బీరప్ప హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – “మా ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ అడ్డగూడూరుకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాలను కేటాయించడం హర్షణీయం. దీనివల్ల మండలంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ ప్రాంతం విద్యాపరంగా అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాబట్టి అందరికీ మేలు జరుగుతుంది” అని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబానికి వితరణ

**కారేపల్లి, ఏప్రిల్ 02(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం మూడుతండాకు చెందిన మూడు జామీ ఇటీవల మృతి చెందింది. పేద కుటుంబం కావటంతో జామీ సంస్మరణ కార్యక్రమానికి రేలకాయలపల్లి మాజీ సర్పంచ్ భూక్య రమణ, మాజీ ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్, మాజీ వార్డు సభ్యులు మూడు వీరస్వామి కలిసి రూ.వేయి నగదుతో తోపాటు 75 కేజీల బియ్యంను శనివారం వితరణ చేశారు. ఈకార్యక్రమలో గణితి సత్యనారాయణ, గతిణి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# హిందువులంతా ఐక్యతను చాటాలి

## కాశీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ నాగేంద్ర సరస్వతి మహా స్వామి



**బీబీనగర్ (జనంసాక్షి):**

హిందువులపై జరుగుతున్న దాడులను తిప్పి కొడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం హిందువులంతా తమ ఐక్యతను చాటాలని కాశీ పీఠాధిపతి శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామి కోరారు. బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో శనివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ సమానమైన గోమాతను అందరూ పూజించాలని, గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. హిందూ సంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనంతరం వక్తలు గుండ్ల శారదా గారు, బేతి కన్నయ్య హిందూ ధర్మం, గొప్పతనం వివరించారు. గురించి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడెం పాండురంగం, ఉప సర్పంచ్ శ్రీధర్, హిందూ సమ్మేళనం అధ్యక్షులు మాశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి కడెం సాయిప్రసాద్, రాష్ట్రీయ స్వయం సేవకులు నరేష్, అరవింద్, శివచరణ్,మహేష్, గోమాత సంరక్షకుడు బండారి బాబు రావు, భజన మండలి సమితి సభ్యులు, దేవస్థాన కమిటీ చైర్మన్ బాలరాజ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కారేపల్లి, ఏప్రిల్ 02(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం అప్పాయిగూడెంకు చెందిన వట్టం సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అనుచరుడు, బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి అజ్మీర వీరన్న పరామర్శించి కొంత ఆర్థిక సాయాన్ని అందించారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవటం విచారకరమని జర్నలిస్టుగా బాధలు తెలిసిన వ్యక్తిగా బాధిత కుటుంబాలకు సాయం చేస్తున్నట్లు వీరన్న తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ఈసం విష్ణు, సూర్యం, రాంమ్మూర్తి, రామారావు, నాగేంద్రబాబు, వాంకుడోత్ విజయ్, భూక్యా రాంకీ తదితరులు పాల్గొన్నారు.



# వధువరులను ఆశీర్వదించిన నాయకులు

**కారేపల్లి, ఏప్రిల్ 02(జనంసాక్షి) :**

బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కారేపల్లి మండల మాణిక్యారంకు చెందిన దారావత్ వికాస్ – వికాస్ వివాహ వేడుక శనివారం జరిగింది. ఈ వేడుకకు వివిధ పార్టీల నాయకులు హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బెల్ కంపెనీ మేనేజర్ గుగులోత్ రవి, బీఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్, తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు డొంకెన రవీందర్, లకావత్ రాము, జడల కళ్యాణ్, కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు,కోశాధికారి సాక్షి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు వార్త వెంకటేశ్వర్లు, అనంతారపు వెంకటాచారి, తేళ్ల శ్రీనివాసరావు, నమస్తే తెలంగాణ నాగేశ్వరరావు, జంగ నరేష్, బీ.అశోక్, జీ.శివ, బాషా తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6000 వేలు అమలుచేయాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

**అడ్డగూడూరు 02 మే 2026 (జనంసాక్షి)**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక బోర్డు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు, జానకిపురం, చౌళ్ళరామరం గ్రామాలలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 1 నుండి 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కుంటున్న సమస్యల

పైన సర్వే,చేయాలని పిలుపు, జిల్లాలో అడ్డగూడూరులో సర్వే లో పాల్గొని వారి సమస్యలు తెలుసుకొని వనం ఉపేందర్ మాట్లాడుతు..వివిధ గ్రామంలో సదరం సర్టిఫికెట్ యూడిఐడి కార్డ్ ఉన్న గత 5సం”నుండి పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నామని కొంత మంది ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి లేక బాధ పడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి వికలాంగులకి మంజూరు చేయాలని. ప్రభుత్వం వచ్చినాక వికలాంగులకు 6 వేలు ఇస్తామని రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఎందుకు ప్రభుత్వం ఇవ్వడం లేదని, తక్షణమే పింక్షన్ పెంచి,కొత్త పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామలలో కమిటీలు చిర్ర గూడూరు,చౌళ్ళరామారం, జానకీపురం గ్రామాలలో గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిత్తలూరి శ్రీహరి అడ్డగూడూరు మండలం అధ్యక్షులు దుస్సా వెంకటేశం, చిర్రగూడూరు గ్రామ అధ్యక్షురాలు శీల శోభ, కార్యదర్శి మాదాని బాలరాజు కడియం నాగయ్య ఉపాధ్యక్షులు శీల ఐలమల్లు సహాయ కార్యదర్శి దర్శనాల జానకిపురం గ్రామ అధ్యక్షులు చింత పరశురాములు కార్యదర్శి బోనాల బాబు, కోశాధికారి బోనాల పద్మ, ఉపాధ్యక్షులు మెతుకు యాదగిరి,సహాయక కార్యదర్శి చింత సావిత్రి,చౌళ్ళరామారం గ్రామ అధ్యక్షులు సంఘీ మల్లేశం, కార్యదర్శి సురకాల శ్రీనివాస్, కోశాధికారి నాగిని జయమ్మ, ఉపాధ్యక్షులు బెజిగం చంద్రయ్య, సహాయక కార్యదర్శి బెజిగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా లక్ష మల్లెల పూజ

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుచున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ఘనంగా లక్ష మల్లె పుష్పార్చన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు స్వామి వారిని పట్టు వస్త్రాలతో అలంకరించి శ్రీవిష్ణు సహస్రనామాలతో భక్తులందరూ లక్ష మల్లెలతో స్వామివారిని అర్చనలతో ఆరాధించారు. అనంతరం భక్తులకు తీర్థ, అన్న ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సాయంత్రం పట్టణంలోని ప్రధాన వీధులలో గరుడ వాహన సేవ నిర్వహించారు.

## లేఖ రాసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

**కనగల్లు, మే 2 (జనంసాక్షి)**
కనగల్ మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ పై అసత్య ఆరోపణలు చేస్తూ లేక వ్రాసి శుక్రవారం కనగల్లు గ్రామ కేంద్రంలో కలంకలం సృష్టించిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తూ వారిపై కనగల్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కనగల్ గ్రామ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ సబండ వర్గాల సమస్యలను అర్థం చేసుకొని వాటిని తక్షణ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ పై గిట్టని వాళ్లు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ ఆయన మనసును గాయపరిచే విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తులకు త్వరలోనే కార్యకర్తలు తగిన గుణపాఠం చెపుతారని తెలిపారు , శ్రీనివాస్ గౌడ్ ద్వారా , వ్యక్తులకైనా, కాంగ్రెస్ పార్టీ కైనా నష్టం వాటిలితే జిల్లా నాయకత్వం దగ్గర కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప ఇలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేసి ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఈ సందర్భంగా మురళీధర్ గౌడ్ హెచ్చరించారు. కనగల్లు గ్రామం తో పాటు మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను నాయకుల ద్వారా తెలుసుకొని వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్న వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ అని గుర్తు చేశారు. లేఖలో పేర్కొన్నట్టు పార్టీలోని పెద్దల అండదండలతో పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించారని తెర వెనుక ఉండిఆరోపణలు చేస్తున్న నాయకులారా దమ్ము ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి మాట్లాడాలని పార్టీలోకి రాక ముందు నుంచి మాకు తండ్రుల నుంచి వచ్చినఆస్తులు ఉన్నాయని ఇదంతా కనగల్లు ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జి ఎడవల్లి సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం, తురకపల్లి సర్పంచ్ కటికనేని నళిని వెంకటేశ్వరరావు, చర్ల గౌరారం సర్పంచ్ చిలక రాజు సునీత వెంకటేశ్వర్లు, బోయినపల్లి సర్పంచ్మా వంపు నాగమణి జానయ్య మాజీ సర్పంచులు మెరుగు శివయ్య, పోచ మల్ల లింగయ్య, నాయకులు కారింగ్ సతీష్, నూనె సైదులు, దొంతర బోయిన శివకుమార్, పందుల రాజా, గౌని నరేష్, కట్టబోయిన పవన్, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## భారీగా గడ్డి కట్టలు దగ్ధం



**వలిగొండ, మే 2 (జనంసాక్షి)**
మండలంలోని ఆరూరు గ్రామంలో కరెంటు తీగలు ఒక దానికి ఒకటి తగిలి మంటలుగా చెలరేగి భారీగా గడ్డి తగులబడిందని స్థానికులు తెలిపారు. కరెంటు తీగల వల్ల తీవ్రమైన నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## మనవళ్లకు ఈత నేర్పిస్తూ తాత మృతి

**పెన్ పహాడ్, మే 02 (జనంసాక్షి)**



వ్యవసాయ బావిలో మనవళ్లకు ఈత నేర్పించుటకు వెల్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని అనిరెడ్డి గూడెంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఎస్ ఐ గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గడ్డం సంజీవరెడ్డి (53) అనే రైతు శుక్రవారం (మే 01న) సాయంత్రం తన మనవడు, మనవరాలికి ఈత నేర్పించుటకు తన భార్య నాగమ్మతో కలిసి గ్రామంలోని ఒక రైతు కు చెందిన వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు.బావిలోకి దిగి పిల్లలిద్దరికీ ఈత నేర్పించి వారిని బావి ఒడ్డున కూర్చో బెట్టి అనంతరం తాను స్నానం చేయుటకు బావి అంచు వద్దకు వెళ్లారు. ఆ సమయంలో ఆయనకు ఒక్కసారిగా కళ్ళు తిరగడంతో అదుపుతప్పి బావిలో పడిపోయారు.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో గాలించినప్పటికీ ఫలితం లేకపోయింది. శనివారం ఉదయం సమయంలో మృతదేహం బావిలో తేలియాడటం కనిపించగా కుటుంబసభ్యులు, గ్రామస్థుల, సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. మృతని కుమారుడు అరవింద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపికృష్ణ తెలిపారు...

## ముత్తిరెడ్డిగూడెంలో ఆధ్యాత్మిక శోభ

**మే 1 నుండి 7 వరకు బీరప్ప స్వామి, గంగాభవాని శంకరుల కళ్యాణ మహోత్సవాలు**

**మోటకొండూరు, మే 2(జనంసాక్షి):**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ గొల్ల-కుర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం మరియు శ్రీశ్రీశ్రీ గంగాభవాని శంకరుల కళ్యాణం, బుగ్గ పోచమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.మే 1 (శుక్రవారం) రాత్రి 8 గంటలకు మందపాసము చేయుటతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.మే 2 (శనివారం) రాత్రి 8 గంటలకు గద్దెబోనము, మైలలు తీయుట వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.మే 3 (ఆదివారం) ఉదయం కొలత బియ్యం, జైలికి పోవుట, సాయంత్రం సర్రువేయుట మరియు బోనాలు వెక్కుట వంటి విశేష కార్యక్రమాలు ఉంటాయి.మే 4 (సోమవారం) ఉదయం 9:15 గంటలకు అత్యంత ప్రధానమైన బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరగనుంది.మే 5 - 7 వరకు రస్తు పంచట, కంసుని కథ, నాగవెల్లి, శంకుతీర్థం మరియు గారడీ వేషములతో ఉత్సవాలు ముగుస్తాయి.అదేవిధంగా, గంగాభవాని శంకరుల కళ్యాణంలో భాగంగా మే 3న గంగాపూజ, మే 4న ఉదయం 8:05 గంటలకు కళ్యాణ మహోత్సవం మరియు బుగ్గ పోచమ్మ తల్లి పండుగ నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్ల తీర్థప్రసాదాలను స్వీకరించాలని శ్రీ బీరప్ప గొర్ల కాపరుల సంఘం ప్రతినిధులు కోరారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### సర్పంచ్ పక్కీరు లత నర్సిరెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మే 2 (జనంసాక్షి):**
మండలంలోని పెద్దగూడెం గ్రామంలో రైతుల ధాన్యం కొనుగోలు సౌకర్యార్థం ఐకేపీ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ పక్కీరు లత నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని సకాలంలో విక్రయించుకునేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు , మహిళలు పాల్గొన్నారు.



## వేద పాఠశాలలో చేరండి వేద విద్యను నేర్చుకోండి

**కొండమల్లేపల్లి, మే 2 (జనంసాక్షి):**
హిందువుల పిల్లలకు కులాలకు అతీతంగా వేదం( స్మార్తం) నేర్పిస్తామని సద్గురు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ వేద విద్యాలయం నిర్వాహకులు ముణావత్ లక్ష్మీరాం మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు, రాజకీయ ప్రముఖులు అంగరంగ వైభవంగా ఆలయాలను నిర్మిస్తున్నారని అట్టి ఆలయాలకు నిత్యం పూజలు నిర్వహిం చేందుకు పురోహితులు లేకపోవడం తమను కలిచివేసిందన్నారు. అందుకే అన్ని కులాల వారికి వేదం( స్మార్తం) విద్యను అందజేసి హిందువుల సంస్కృతి సంప్రదాయాలను భావితరాల వారికి అందించాలని కృషి చేస్తున్నాను అన్నారు. 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల లోపు 5వ తరగతి పూర్తి చేసి తెలుగులో చక్కగా రాయగల, మాట్లాడగల నైపుణ్యం ఉన్న హిందూ విద్యార్థులకు ఉచితంగా వేద విద్యను నేర్పిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ వేదం నేర్చుకోవడానికి మూడు సంవత్సరాల కాలం పడుతుం దన్నారు. వేద విద్యలో పట్టా పొందిన పురోహితులచే వేద విద్యను అందించడం జరుగు తుందన్నారు. కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోవా లన్నారు. వేద విద్యను పూర్తి చేసు కుంటే పెళ్లిలు, నోములు, వ్రతాలు, ఆలయాలలో పూజలు, శుభకార్యాలు నిర్వహించవచ్చునన్నారు వేద పాఠశాల నిర్వహణ ఖర్చుతో కూడుకున్నదని దాతలు తమ వంతుగా సహకరించి పేద విద్యార్థులకు వేద విద్యను అందించడానికి ఆర్థికంగా చేయూత నివ్వాలని కోరారు. కొండమల్లేపల్లి పట్టణంలోని చింతచెట్టు తండా రోడ్డులో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ఆధ్యాత్మిక ధర్మక్షేత్రంలో వేద పాఠశాల నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు, సహాయం చేయదలచిన వారు ఈ నెంబరును సంప్రదించాలన్నారు 9848009593 కోరారు.



## భువనగిరి తహశీల్దార్‌కు ఘన సన్మానం

**భువనగిరి, మే 2 (జనంసాక్షి)**

తెలంగాణ మీ సేవ ఆపరేటర్స్ అసోసియేషన్ (టీఎంఓఏ) ఆధ్వర్యంలో శనివారం భువనగిరి తహశీల్దార్ సి. జగన్ మోహన్ ప్రసాద్‌ను సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజలకు సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందించాల్సిన బాధ్యత ఆపరేటర్లపై ఉందన్నారు. సేవలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించే సమయంలో అవసరమైన పత్రాలను సక్రమంగా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను నాణ్యతతో అందించాలని తెలిపారు. అనంతరం మీ సేవ ఆపరేటర్లు



అడిగిన పలు సందేహాలకు తహశీల్దార్ సమాధానాలు ఇచ్చి మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఓఏ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జానీ అలీ, కోశాధికారి సజన్‌లాల్, సభ్యులు భరత్, శ్రీశైలం, రాములు, పురుషోత్తం, సత్యనారాయణ, భాస్కర్, విశ్వేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కోర్ట్ ప్రత్యేక న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ

**దేవరకొండ, మే 02(జనంసాక్షి)**

నల్లగొండ జిల్లా పోక్సో కోర్ట్ ప్రత్యేక న్యాయమూర్తి కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు శనివారం దేవరకొండ పట్టణంలోని న్యాయస్థానంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఆకస్మిక తనిఖీ చేసారు. న్యాయమూర్తి కులకర్ణి విశ్వనాథ్ దిలీప్ రావు మాట్లాడుతూ న్యాయవాదులు ఈ ప్రాంత పరిధిలోనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని, కక్షిదారులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక న్యాయవాదులు పనిచేసి పెండెన్సి తగ్గించాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె. అనిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.వి.ఎస్ హరీష్ బాబు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్నేహ , బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సన్నాయిల ఉమామహేశ్వర్, వనం జగదీశ్వర్, సీనియర్ న్యాయవాదులు నెమ్మికంటి రమాశంకర్, ఏ జి పి , ఎండి షౌకత్ అలీ, ఈడెం రవి,



చెన్నగాని అశోక్, సపవత్ శ్రీకాంత్, ఎర్ర కృష్ణ, బోలె సాయి, కేతావత్ శంకర్, రామావత్ గణేష్, అల్వాల్ రెడ్డి, రామావత్ రమేష్, శంకర్, వి. అనిల్, సూపర్టెండెంట్లు అజార్ అలీ, గుడిపాటి సరిత, గిరిధర్, సాగర్ రెడ్డి, కోర్టు సిబ్బంది, కోర్టు పోలీసులు పాల్గొన్నారు.



## విద్యతోటే సమాజంలో మార్పు సాధ్యం

**❑పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం**

**❑శాసనసభ్యులు మందుల సామేలు**

**తుంగతుర్తి మే 2 (జనంసాక్షి)**

విద్యతోటే సమాజంలో మార్పు వస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్పులు సాధించి మండల ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని డిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. అందుకోసమే ప్రభుత్వం వసతి గృహాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టామని డైట్ చార్జీలు పెంచామని తెలిపారు, తిరుమలగిరి లో





నూతనంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు చేరీ తమ విద్యను కొనసాగించాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవ సేవ దైవ సేవతో సమానం

**భవాని గ్రూప్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ మతకాల చలపతిరావు**

**ఘనంగా ల్యాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మనీ**

**సూర్యాపేట (జనంసాక్షి):**

నర్సింగ్ విద్యార్థుల జీవితంలో ల్యాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మనీ ముఖ్యమైన కార్యక్రమం అని భవాని గ్రూప్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ మాతకాల చలపతిరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భవాని కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ల్యాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాంప్ లైటింగ్ అండ్ ఓత్ టేకింగ్ సెర్మనీ సాధారణ కార్యక్రమం కాదని, ఇది ఒక సేవా ప్రమాణంకు ప్రారంభమని తెలిపారు. నర్సింగ్ అనేది మహోన్నత సేవా వృత్తి అన్నారు. రోగి బాధను అర్థం చేసుకుని, అతనికి ధైర్యం చెప్పి ఆరోగ్యాన్ని తిరిగి అందించడంలో నర్సుల పాత్ర అమూల్యమని కొనియాడారు. సేవ చేయడం అనేది దైవసేవతో సమానమని, ఈ భావంతో మీరు ముందుకు సాగితే చేసే ప్రతి పని పవిత్రమవుతుంద న్నారు. తమ కళాశాలలో ఉత్తమ సెమిస్టర్ ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. భవాని నర్సింగ్ కాలేజ్‌కు అనుబంధంగా ఉన్న హెల్తీపై హాస్పిటల్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం






అందించడం తమ ప్రత్యేకత అన్నారు. ఆధునిక ల్యాబ్‌లు, నూతన టెక్నాలజీతో ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అవకాశాలు పెంపుతో పాటు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కోసం మార్గదర్శనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, హాస్పిటల్ స్టాఫ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోళి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

**వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించిన దంపతులు, వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు**

**బీబీనగర్ (జనంసాక్షి):**

బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి ప్రణీత పింగళ్ రెడ్డి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పెళ్లి రోజు ను పురస్కరించుకొని తమ గృహ నివాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులచే వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రణీతపింగళ్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం పింగళ్ రెడ్డి దంపతులు వారిని శాలువాలతో సత్కరించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న వారికి వివిధ రకాల వంటకాలతో కూడిన పెళ్లి భోజనాలను ఏర్పాటు చేసి స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, ఎమ్మెల్యే కుమార్తె కుంభం కీర్తి రెడ్డి, సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, పొత్తంశెట్టి





వెంకటేశ్వర్లు, మండల నాయకులు సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, సుర్వి వేణు గౌడ్, తల బోయిన గణేష్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, దండం ప్రభాకర్, మన్నే బాలరాజ్, గూడూరు నిఖిల్ రెడ్డి, కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్ రమాదేవి

**మునుగోడు మే 02 (జనం సాక్షి):**

మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి శనివారం పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని జాగ్రతలు పాటిస్తూ పనులు చేయాలని, ఉదయం గంటల 7.30 నిమిషాల నుంచి గంటల 10.30 నిమిషాల వరకు ఉపాధి హామీ పనులు జరిగేలా చూడాలని అన్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా



చూసుకోవాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ కు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాలకూరి నరసింహ గౌడ్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మడుగులపల్లిలో ఆధార్ గోస

## వెంటనే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యులకు నరకయాతన**

**విలేకరుల సమావేశంలో నిడమనూరు మాజీ డైరెక్టర్ కాసిం డిమాండ్**



**మడుగులపల్లి, మే 02( జనంసాక్షి):** మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడం వల్ల మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిడమనూరు మాజీ డైరెక్టర్ కాసిం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ ప్రతి చిన్న పనికి ఆధార్ కార్డు తప్పనిసరి అయిన తరుణంలో, మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మండలంలోని పేద ప్రజలు, రైతులు, కూలీలు ఒక్క చిన్న సవరణ కోసం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్యాలగూడ లేదా నల్గొండ పట్టణాలకు వెళ్లాల్సి రావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు పెన్షన్ల కోసం ఈ-కేవైసీ చేయించుకోవాలని వృద్ధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కానీ వారికి అందుబాటులో కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు అటు విద్యార్థులు, ఇటు సామాన్య ప్రజలు వందలాది రూపాయలు ఆటో ఛార్జీలకు ఖర్చు చేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లినా, అక్కడ సర్వర్ సమస్యల వల్ల పని పూర్తికాక ఖాళీ చేతులతో తిరిగి వస్తున్నారని గుర్తు చేశారు మడుగులపల్లి మండల ప్రజల కష్టాలను గుర్తించి, తక్షణమే తహసీల్దార్ కార్యాలయంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో మండల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అయన హెచ్చరించారు.



# ముగిసిన బ్రహ్మోత్సవాలు

**హాలియా ఏప్రిల్ 2 జనంసాక్షి**

హాలియా, సాయి ప్రతాప్ నగర్ కాలనీలో కొలువై ఉన్న స్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసినవి ఆలయ అర్చకుడు గోవర్ధన రాఘవాచార్యులు ఆధ్వర్యంలో . ఉదయం మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, కుంభ ప్రోక్షణ, పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్ దంపతులు, మనాది రవీందర్ శ్రీలత దంపతులు, వెంకటేశ్వరరాజు, పెనుకొండ సుబ్బారావు, రావుల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో**

# ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారం

**హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**



**హాలియా, మే 2 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం మదారి గూడెం గ్రామంలోని కేవస్ గార్డెన్స్‌లో నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, కొత్త రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇట్టి సభలో హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అల్పాహార పథకం, దివ్యాంగ విద్యార్థులకు మోటార్ వాహనాల పంపిణీ, సహజ సేంద్రియ వ్యవసాయం వంటి కొత్త కార్యక్రమాలపై వివరించారు.అలాగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభమైనప్పటి నుంచి హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రజలకు మేలు చేసే దిశగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, మున్సిపల్ కమిషనర్లు, మండల రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి ప్రమాణ స్వీకార మహోత్సవానికి భారీగా బయలుదేరిన ఆర్యవైశ్యులు



**హాలియా జనంసాక్షి ఏప్రిల్ 2**

హైదరాబాదు లో హస్తినాపురం జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం నాడు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాలియా నుండి అనుముల మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోలా సైదులు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు భారీగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుని మర్యాదపూర్వక కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి వాసులుహా లి యా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసు బచ్చు వెంకన్న. బి ఆర్ ఎస్ నాయకులు చిట్టిపోలు శ్రీనివాసు హ లియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్. సముద్రాల శ్రీనివాసులు. చీదళ్ల శ్రీకాంత్ కిరాణం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పాంపాటి వెంక టేశం బచ్చు సతీష్ గందె మహేష్ పి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 4న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు, శనగల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మాక్సి లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీసీ విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** బీసీ విద్యుత్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బెల్లంకొండ భరత్, డివిజన్ అధ్యక్షుడు కుంభం ఉపేందర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ వద్ద బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీ ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి కృష్ణారావు, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, మధు, శ్రీకృష్ణ, గంగరాజు, నాగరాజు, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి మండలంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు ఇవే

**కొండమల్లేపల్లి, మే 2 (జనంసాక్షి):** పాఠశాలల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయిన నేపథ్యంలో తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని పాఠశాల విద్యాశాఖ కోరింది. పిల్లలను బడుల్లో చేర్పించే ముందు పాఠశాల గుర్తింపును తప్పనిసరిగా తెలుసుకోవాలని గుర్తింపు లేని పాఠశాలల్లో చేర్పవద్దని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా గుర్తింపు పొందిన పాఠశాలల వివరాలను విద్యాశాఖ అధికారిక schooledu. telangana.gov.in లో ఉంచామని తెలిపారు. వెబ్‌సైట్‌లో జిల్లా, మండలం వారీగా గుర్తింపు పొందిన పాఠశాలల జాబితా లిస్ట్‌ఆఫ్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ఆయా మండలంలోని గుర్తింపు పొందిన పాఠశాలల పేరు స్థాపన సంవత్సరం, బోర్డు సిలబస్, సిబిఎస్ఈ లేదా స్టేట్ చిరునామా వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. కొండమల్లేపల్లి మండలంలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు సోలిడార్ తెలంగాణ హైస్కూల్, సంజీవని హైస్కూల్, మటిల్డ హైస్కూల్, సాయి సిద్ధార్థ హైస్కూల్, గౌతమి హైస్కూల్, శ్రీ కృష్ణవేణి హైస్కూల్, నాగార్జున హైస్కూల్, సంస్కృతి హైస్కూల్, ఎస్వీఆర్ హైస్కూల్ (పాత వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్), విజయమేరి యుపిఎస్, రెయిన్ బో యుపిఎస్, విజార్డ్ యుపిఎస్, స్మార్ట్ కిండర్ స్టార్స్ స్కూల్ లకు మాత్రమే ప్రభుత్వ అనుమతి పొందారు. విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ పాఠశాలలో చేర్పించే ముందు అన్ని వివరాలు తెలుసుకున్నాకే పూర్తి నిర్ణయం తీసుకోవాలి. అలాగే ప్రభుత్వం ఫీజులను నియంత్రించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. విద్యా సంవత్సరాలు మారుతున్నాయి తప్పవాటి నియంత్రణకు చర్యలు శూన్యమయ్యాయి. కనీసం ప్రస్తుత వార్షిక ట్యూషన్ ఫీజు ఎంతో వెబ్‌సైట్లో ఉంచితే ఏయే పాఠశాల ఫీజులు ఎలా ఉన్నాయో తల్లిదండ్రులు తెలుసుకుంటారని కొందరు సూచిస్తున్నారు. దానివల్ల ఏటా ఎంత ఫీజు పెరుగుతుందో తెలిసిపోతుందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# మోతాదుకు మించి ఎరువులు వాడితే భూసారం తగ్గుతుంది

## కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ టి భరత్



**టేకులపల్లి,మే 2(జనంసాక్షి):** మోతాదుకు మించి ఎరువులు వాడినట్లయితే భూసారం తగ్గుతుందని, రైతులు గమనించాలని కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ టి భరత్ అన్నారు.రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం వారు టేకులపల్లి మండలం బోడు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కృషి విజ్ఞాన కేంద్రం డా. టి. భరత్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు పంటలను పండించే క్రమంలో మోతాదుకు మించి ఎరువులను వాడకం చెయ్యడం వలన భూసారం తగ్గిపోవడం గమనించటం జరిగినదని తెలిపారు. అలాగే మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే పండించాలని అన్నారు. విస్తరణ శాస్త్రవేత్త డా. హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ రైతులు కృషి విజ్ఞాన కేంద్రం యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. ఉద్యాన శాస్త్రవేత్త బి శివ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలు అవగాహన కార్యక్రమనీ గురించి వివరించడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ చేయబోతున్నారని వివరించడం జరిగినది. రైతులు ఒకే రకమైన పంటలను పండిస్తున్నారు. అందువలన ఇది రైతులకు కూడా గిట్టుబాటు కావడం లేదని, కనుక రైతులు పంట మార్పిడి పాటించడం ద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందటంతో పాటు నేలతల్లి ఆరోగ్యా న్ని కూడా కాపాడుకోవచ్చని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే పంట మార్పిడి విధానాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ముఖ్యంగా పందిరిలో కూరగాయల సాగు, ఆయిల్ పామ్ పంట, నీళ్ల సౌకర్యం లేని చోట కుంకుడు పంటను పండిస్తే కనుక తక్కువ పెట్టుబడితో అధిక నికరం ఆదాయం పొందవచ్చని అవగాహన కల్పించచారు. మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ రైతులు అందరు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, 60 మంది రైతులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించాలని మున్సిపల్ కార్మికుల నిరవదిక సమ్మె



**కల్లూరు మే 02(జనం సాక్షి)** కల్లూరు మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటీ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యం లో మున్సిపాలిటీ కార్మికులు శనివారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్మిక యూనియన్ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీగా ఏర్పడి 11 నెలలు అయినా కేవలం రెండు నెలలు మాత్రమే వేతనాలు చెల్లించటం జరిగిందని అన్నారు. గత9 నెలలు గా వేత నాలు అందక జీవనం భారంగా మారిందని వాపోయారు. వేతనాలు చెల్లింపు విషయం పై మున్సిపల్ కార్మికులు అంతా కలిసి కల్లూరు సబ్ కలెక్టర్, మున్సిపాలిటీ చైర్మన్, మున్సిపాలిటీ మేనేజర్ తదితర అధికారుల దృష్టికి వినతి పత్రాలు ద్వారా సమస్యను తీసుకెళ్లినప్పటి కిని నేటికీ పరిష్కారం కాలేదని అన్నారు. ప్రభుత్వంలో, అధికారు ల్లో ,స్పందన లేనందున దిక్కులేని పరిస్థితు ల్లో నిరవధిక సమ్మెకు వెళ్లామని పేర్కొన్నా రు. అనంతరం రాష్ట్ర ఏఐటీయూసీ కార్య దర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు అర్థం చేసుకొని కార్మికుల సమస్య ను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మా సమ్మెకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో మున్సిపాలిటీ కార్మికులు సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు .జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ కార్మికులు జీవితాలు గడవడం కోసం సమ్మె పోరాటం నిర్వహణ కోసం ప్రజలు తోచిన పద్ధతుల్లో ధన ,వస్తు రూపంలో సహకారం అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఐట ీయుసి అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ ,వేము రాంబాబు ,మున్సిపాలిటీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి, వజీర్మియా ,ప్రకాష్ ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు నియామకం



**నేరేడుచర్ల( జనంసాక్షి )** నేరేడుచర్ల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు నియామకం జరిగింది. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ కో ఆప్షన్ నూతన సభ్యులు ఎన్నికను మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మున్సిపల్ చేపట్టారు. పురపాలక శాఖ అనుభవం కలిగిన విభాగం నుండి, అలక శ్రవణ్ రెడ్డి, పానుగంటి శోభ, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైనార్టీ విభాగం నుండి షేక్ ఖాదర్ ఖాన్, షేక్ మొగలాభి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగరాజు నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు నియామక పత్రం అందజేశారు.నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులను, కౌన్సిల్ సభ్యులు, పుర ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేరేడు చర్ల మున్సిపాల్టీకి అభివృద్ధికి కోసం తీసుకోవాల్సిన చర్యల పై కౌన్సిల్ సభ్యులకు తన సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్ యారవ లక్ష్మి, కొణతం మంజుల, నన్నేపంగ శ్రీను,తాళ్ళ లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, మహమ్మద్ అబ్దుల్ కలీం, బొలిశెట్టి లక్ష్మయ్య,మున్సిపల్ మేనేజర్ యాకుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# సమతుల్యమైన ఆహారంతోనే గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం

**బూర్గంపహాడ్ మే 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సమతుల్యమైన ఆహారం తీసుకున్నప్పుడే బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ మోహన్ రావు లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ ఎస్టీ కాలనీ, బత్తులనగర్ లో రెండు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు టీహెచ్ఆర్ కార్యక్రమంలో భాగంగా తినుబండారాలు, పాలు, కోడిగుడ్లు, బాలామృతం ప్యాకెట్లు, బియ్యం, నూనె తదితర వాటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుని ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవాలని, కిశోర బాలికలు, మూడేళ్ల చిన్నారులు బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే రక్తహీనత లేకుండా ఉంటుందన్నారు. అనంతరం పశు వుల షెడ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొర్రా జ్యోతి, గుండమళ్ల పుల్లమ్మ, పాలకవర్గ సభ్యులు కుర్సం రేవతి, కుంజా రజిత, బాదావత్ సురేష్, గుండి వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపల్ నూతన కమిషనర్ రామదుర్గారెడ్డి నియామకం



దేవరకొండ మున్సిపల్ నూతన కమిషనర్ మందడి .రామదుర్గారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా కల్లూరు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన పూర్ణచందర్ పదవీ విరమణతో ఖాళీ అయిన స్థానంలో వీరు బాధ్యతలు చేపట్టారు. పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి,పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేలా కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి , దేవరకొండ

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ నూతన కమిషనర్

దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మందడి రామ దుర్గారెడ్డి శనివారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చించారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పట్టణ సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా సమన్వయంతో ముందుకు సాగాలని కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

జనం సాక్షి , దేవరకొండ







## ఘనంగా మే డే ఉత్సవాలు

**గుండాల మే 1 ( జనంసాక్షి )**
గుండాల మండల వ్యాప్తంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా మండల పరిధిలోని వస్తాకొండూర్ గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక కర్షకులతోపాటు ఏఐటీయూసీ సిఐటియు హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు చెట్టిపల్లి రాములు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సురారపు ముత్తయ్య ఆధ్వర్యంలో సిపిఐ సిపిఎం నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించరు ఈసందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సూరారపు ముత్తయ్య మాట్లాడుతూ మేడే జిందాబాద్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ చారిత్రక పోరాటం ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల అనిల్ కుమార్ గౌడ్ ఉపసర్పంచ్ చెట్టిపల్లి పరశురాములు గౌడ కార్మిక సంఘం నాయకులు పిట్టల పూర్ణచందర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు చెట్టిపల్లి యాదగిరి ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మైబెల్లి బూడిద భాష చెట్టిపల్లి శ్రీను చెట్టిపల్లి రామచందర్ సురారపు సుధాకర్ యాకుబ్ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు బట్ట యాదగిరి వంగాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరులో మిన్నంటిన సంబరాలు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలభిషేకం

**మోటకొండూరు, మే 2(జనంసాక్షి):**
మోటకొండూరు మండల కేంద్రానికి నూతనంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను కేటాయించడంపై మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా గంగాపురం మల్లేష్ మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, పబ్లిక్ స్కూల్ కేటాయింపుతో స్థానిక విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో పాటు రాష్ట్ర, మండల స్థాయి సీనియర్ నాయకులు ,మహిళా సంఘాల నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సమతుల్యమైన ఆహారంతోనే గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం

**బూర్గంపహాడ్ మే 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సమతుల్యమైన ఆహారం తీసుకున్నప్పుడే బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి, ఉపసర్పంచ్ మోహన్ రావు లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ ఎస్టీ కాలనీ, బత్తులనగర్ లో రెండు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు టీహెచ్ఆర్ కార్యక్రమంలో భాగంగా తినుబండారాలు, పాలు, కోడిగుడ్లు, బాలామృతం ప్యాకెట్లు, బియ్యం, నూనె తదితర వాటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుని ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొర్రా జ్యోతి, గుండమల్ల పుల్లమ్మ, పాలకవర్గ సభ్యులు కుర్సం రేవతి, కుంజా రజిత, బాదావత్ సురేష్, గుండి వెంకటేశ్వర్లు, ఆశావర్కర్లు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఒకరు మృతి-నలుగురికి గాయాలు

**చంద్రుగొండ, మే 02 (జనంసాక్షి):** మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు మెరుపులు పిడుగులతో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. పిడుగుపాటుకు ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు గాయలతో బయటపడ్డారు. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గానుగపాడు గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన కోంద్రు వినోద్ (28) తీట్ల అశోక్, పణితి కాంతారావు, శ్రీరాంపురం గ్రామానికి చెందిన ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల రాజశేఖర్ స్నేహితులు. గానుగపాడు గ్రామశివారులో వరికోత కోస్తున్నారు. పరిశీలించేందుకు నలుగురు వెళ్ళారు. కాగా ఈ క్రమంలో గాలిదుమారం, వర్షం మొదలైంది. నలుగురు ఓ చెట్టు కిందికి చేరారు. అప్పుడే పిడుగు పడింది. నలుగురికి గాయాలయ్యాయి. అపస్మారకస్థితికి చేరారు. నలుగురిలో వినోద్ ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో 108 అంబులెన్స్ లో కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఇదిలా ఉండగా మంగయ్యబంజర్, పోకలగూడెం పంచాయితీల్లో ఉరుములు పిడుగులతో వర్షం పడింది. మండలకేంద్రం చంద్రుగొండలో ఎస్సీ కాలనీ శివారులో ఓ చెట్టుపై పిడుగు పడింది. ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ నూతన కమిషనర్

దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మందడి రామ దుర్గారెడ్డి శనివారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చించారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పట్టణ సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా సమన్వయంతో ముందుకు సాగాలని కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

జనం సాక్షి , దేవరకొండ

# మడుగులపల్లిలో ఆధార్ గోస

## వెంటనే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యులకు నరకయాతన

### విలేకరుల సమావేశంలో నిడమనూరు మాజీ డైరెక్టర్ కాసిం డిమాండ్

**మడుగులపల్లి, మే 02( జనంసాక్షి):**
మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడం వల్ల మండల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నిడమనూరు మాజీ డైరెక్టర్ కాసిం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా కాసిం మాట్లాడుతూ ప్రతి చిన్న పనికి ఆధార్ కార్డు తప్పనిసరి అయిన తరుణంలో, మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మండలంలోని పేద ప్రజలు, రైతులు, కూలీలు ఒక్క చిన్న సవరణ కోసం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్యాలగూడ లేదా నల్గొండ పట్టణాలకు వెళ్లాల్సి రావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు పెన్షన్ల కోసం ఈ-కేవైసీ చేయించుకోవాలని వృద్ధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కానీ వారికి అందుబాటులో కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు అటు విద్యార్థులు, ఇటు సామాన్య ప్రజలు వందలాది రూపాయలు ఆటో ఛార్జీలకు ఖర్చు చేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లినా, అక్కడ సర్వర్ సమస్యల వల్ల పని పూర్తికాక ఖాళీ చేతులతో తిరిగి వస్తున్నారని గుర్తు చేశారు మడుగులపల్లి మండల ప్రజల కష్టాలను గుర్తించి, తక్షణమే తహసీల్దార్ కార్యాలయంలో శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో మండల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అయన హెచ్చరించారు.

# స్వతంత్ర సమరయోధురాలు కామ్రేడ్ మచ్చ సూరమ్మ మృతి

## సూరమ్మ మృతదేహానికి నివాళులర్పించిన సిపిఐ జిల్లా నాయకత్వం'

**మధిర, మే 02 (జనంసాక్షి):**
ఎప్పుడు ఏ పార్టీ కండువా మారుస్తారో తెలియని నేటి రాజకీయ పరిస్థితుల్లో,ఆదర్శాల కోసం కడదాకా కమ్యూనిస్ట్ సిద్ధాంతానికే కట్టుబడి బతికిన స్వతంత్ర సమరయోధురాలు అమరజీవి కామ్రేడ్ మచ్చ సూరమ్మ ఆదర్శవంతురాలు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. మధిర మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధురాలు సీనియర్ సిపిఐ కార్యకర్త అమరజీ కామ్రేడ్ మచ్చ సూరమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సూరమ్మ మృతి వార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా నాయకత్వం మల్లవరం గ్రామానికి తరలివచ్చింది. సూరమ్మ పార్దేవ దేహాన్ని సందర్శించిన జిల్లా నాయకత్వం ఆమె పార్థివ దేహం పై సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్మల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో,దేశభక్తి,సామాజిక న్యాయం పట్ల ఉన్న నిబద్ధతతో అనేకమంది



యువకులు,మేధావులు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం వైపు నడిచారని అలా నడిచిన వారిలో మచ్చ సూరమ్మ ఒకరిని భాగం హేమంతరావు కొనియాడారు. మచ్చ సూరమ్మ,తన భర్త సత్య నారాయణ,కుమారుడు హనుమంతరావు కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల అచంచలమైన విశ్వాసంతో,చివరి వరకు అదే భావజాలంతో జీవించారని అన్నారు. సూరమ్మ కుమారుడు అమరజీవి కామ్రేడ్ మచ్చ హనుమంతరావు మల్లవరం గ్రామ సర్పంచిగా గ్రామానికి అనేక సేవలు అందించి గ్రామ ప్రజల హృదయాల్లో తమ పేరును చిరస్థాయిగా నిలుపుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మచ్చ సూరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ కుటుంబ సభ్యులు,వెంకటేశ్వరరావు, పద్మ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రహీం, జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ ,పేరుమల పల్లి ప్రకాష్ రావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,సిపిఐ గ్రామ కార్యదర్శి పరుచూరి రాము, సిపిఐ మండల నాయకులు మచ్చ వెంకటేశ్వరావు గరిడేపల్లి వెంకటేశ్వరరావు మందడపు సత్యనారాయణ గ్రామ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభాగణన-2027 దేశ ప్రణాళిక అభివృద్ధికి అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది

### మధిర కమిషనర్ సంపత్ కుమార్




**మధిర, మే 02 (జనంసాక్షి):**
మధిర మున్సిపాలిటీ పరిధిలోని జనాభా గణన -2027 లో భాగంగా సూపర్వైజర్, ఎనిమిరేటర్స్ కి గత మూడు రోజుల నుంచి స్థానిక గర్ల్స్ హైస్కూల్లో శిక్షణ కార్యక్రమం జరుగుతుంది. శనివారం ఈ శిక్షణ కార్య క్రమం ముగింపు సందర్భంగా కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సూపర్వైజర్, ఎనిమిరేటర్ అంకితభావంతో, అత్యంత శ్రద్ధతో మీ విధులను నెరవేర్చవలసిన బాధ్యత మీపై ఉందని, దీనివల్ల దేశ ప్రణాళిక మరియు అభివృద్ధికి అవసరమైన సమాచారం అందుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మే 11 నుండి జూన్ 9 వరకు 30 రోజులపాటు ఉండునని మరియు ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఏనుమిరేషన్ మే 10 వరకు చేసుకోవచ్చునని తెలిపారు. ప్రతి సూపర్వైజర్, ఏనూమిరేటర్ విధుల గురించి వివరంగా తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన కొరకు సూచనలు, ఎనిమిరేటర్లు సూపర్వైజర్ల పాత్రలు, బాధ్యతలు, న్యాయపరమైన నిబంధనలు, హక్కులు, భవనము, గణన గృహములకు నెంబర్లు ఇచ్చుట మరియు అమరిక పటమును తయారు చేయుట, ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రశ్నలు పూరించుటకు సూచనలు, స్వీయ గణన పై పూర్తి అవగాహనను జిల్లా ఫీల్డ్ ట్రైనర్స్ బి. జ్ఞానేశ్వరచారి, జల్లా విశ్వనాథం కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాట్లను సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి అందించారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో 31 మంది శిక్షకులు పాల్గొన్నారని తరువాత మూడు రోజులపాటు మరియొక 31 మందికి శిక్షణ ఇక్కడే ఉండునని తెలిపారు. ఈ శిక్షణలో యాప్ ల గురించి పూర్తి అవగాహనను, యాప్ ల ఇన్స్టాలేషన్ గురించి ఫీల్డ్ టెక్నీషియన్ కిరణ్ వివరించారు. చివరగా మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సూపర్వైజర్, ఎనిమిరేటర్లకి సెన్సెస్ కిట్స్,ఆర్డర్ కాపీలు, ఐడెంటిటీ కార్డులను అందించడం జరిగింది.

## ఐకెపి కొనుగోలు కోసం పడి కాపులు కాస్తున్న జాతీయ రహదారిపై ధాన్యం రాశులు

™|q1˜¢yû T2 (|qk{¡®) :



ఎప్పుడెప్పుడు ఐకెపి కొనుగోలు కేంద్రాలు తమ ధాన్యాన్ని కాటా వేస్తారా అని జాతీయ రహదారిపై ధాన్యాన్ని ఆరబోసి పడిగాపులు కాస్తున్న రైతులు. ఐకెపి కేంద్రాలలో రాశులుగా పోసిన ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో రాశులుగా అలాగే మిగిలిపోయాయి. ధాన్యం కొనుగోలు వ్యవహారంలో నడుస్తున్న డ్రామాలు, నాటకాలు మిల్లర్లు ఆడుతున్నారాలేక ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆడుతున్నారా అనేది అర్థంకాక ఆడ్రామాలకు, వ్యయ ప్రయాసలకు విసుకు చెందిన అధిక శాతం మంది రైతులు గిట్టుబాటు ధరలు లభించకపోయినా పచ్చిదాన్యాన్నే మధ్యద ళారీలకు అమ్ముకొన్నారు. మిగిలిన రైతులుతమ ధాన్యాన్ని ఎందుకు ఆరబోశామా ఐకెపి కొనుగోలు కేంద్రాలను నమ్ముకొని తప్పు చేశామని రైతులు మదన పడుతున్నారు. రైతులు తమధాన్యాన్ని కొనుగోలు కేంద్రలకు అమ్ముకోవాలంటే "అమ్మబోతే అడవి కొనబోతే కొరివి"అన్నచందంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు.




## భవన నిర్మాణ కార్మికుల వేతనాలు పెరుగుదల

### ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ప్రసాద్

**టేకులపల్లి, మే 2(జనంసాక్షి):**
పెరుగుతున్న నిత్యా వసర వస్తువుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికుల కూలీలను పెంచుకోవడం జరిగిందని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐ.ఎఫ్ టి యు) టేకులపల్లి ఏరియా నాయకులు జక్కుల వెంకన్న అన్నారు. శనివారం మెండు వినోదు అధ్యక్షతన టేకులపల్లిలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఆ సమావేశంలో మే ఒకటి నుంచి ఈ క్రింది రేట్లను అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.తాపీ మేస్త్రి కి వెయ్యి రూపాయల నుండి 1100 రూపాయలకు, తాపీ పురుషుడికి కూలికి 700 నుండి 800 రూపాయలకు, మహిళా కూలీకి 700 రూపాయలు అమలు అయ్యే విధంగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ రేట్లు నేటి నుండి మే ఒకటి 2027 వరకు అమలులో ఉంటాయని వారు తెలిపారు.ఈక్రింది రేట్లను టేకులపల్లి మండలంలోని తాపీ మేస్త్రీలు గృహ నిర్మాణ యజమానులు సహకరించి అమలు చేయాలని కోరారు. ప్రతినెల 1వ తారీఖున ప్రతి కార్మికుడు సెలవు దినముగా విధిగా పాటించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అలా అమలు చేయని తాపీ మేస్త్రిలు యూనియన్ తీసుకొనే నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సి వస్తుందని తెలియజేశారు.ఈ సమావేశం లో జక్కుల వెంకన్న దేగటి క్రాంతి కుమార్ వంశీ, శ్రీను, మేస్త్రిశోభన్,కానుగుల వెంకన్న, నామ కార్తీక్, పెనక సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జగత్‌పల్లిలో ఐకేపీ సెంటర్ ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, మే 2 (జనంసాక్షి):**
మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో సర్పంచ్ గీతా మహేష్ యాదవ్ ఐకేపీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతా మహేష్ మాట్లాడుతూ రైతులకు ఐకేపీ సెంటర్ ద్వారా మరింత సౌకర్యవంత మైన సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తన్నీరు దివ్యశ్రీ కి సన్మానం

**ములకలపల్లి ఏప్రిల్ 3 జనంసాక్షి :**
మొన్న విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని చాపరాలపల్లి గ్రామానికి చెందిన తన్నీరు దివ్యశ్రీ 547 మార్కులతో మండల సెకండ్ టాపర్ సాధించిన విషయం విధితమే. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచిన దివ్యశ్రీని చైతన్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఈర్ల రామ్మోహన్ రావ్ అధ్యక్షతన ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించి, అభినందనలు తెలియచేయడం జరిగింది. తండ్రి ప్రముఖ పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. మధ్యతరగతి కుటుంబం చెందిన అమ్మాయి చదువులో పలువురికి ఆదర్శప్రాయంగా ఉన్నదని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొరసా రామకృష్ణ, సున్నం ప్రసాద్, కుంజ సూర్యనారాయణ, ఈసం విజయరావు తల్లిదండ్రులు పవన్ కుమార్- నిర్మల , నానమ్మ తాతయ్యలు నాగేశ్వర రావు - పుష్పావతి లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

**ములకలపల్లి ఏప్రిల్ 3 జనంసాక్షి :**



మండలం లోని తాళ్ళపాయి గ్రామానికి చెందిన కీసర బీముడు అనే వ్యవసాయ కూలి కి రక్తహీనత వల్ల కిడ్నీ, లివర్ సమస్యతో తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరి గింది. ఇతను ప్రస్తుతం వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని భార్య కీసరి సుజాత మధ్యాహ్న భోజన కార్మికురాలు , రెక్కడితే గానీ పూట గడవని ఈ నిరుపేద కుటుంబం వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. సహాయం చేయాలనుకునేవారు 8919547021 నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చెల్లించాలని వారు కోరుకుంటున్నారు.

## పిడుగుపాటుకు ఒకరు మృతి

### నలుగురికి గాయాలు



**చంద్రుగొండ, మే 02 (జనంసాక్షి):**
మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు మెరుపులు పిడుగులతో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. పిడుగుపాటుకు ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు గాయలతో బయటపడ్డారు. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గానుగపాడు గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన కోండ్రు వినోద్ (28) తీట్ల అశోక్, పణితి కాంతారావు, శ్రీరాంపురం గ్రామానికి చెందిన ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల రాజశేఖర్ స్నేహితులు. గానుగపాడు గ్రామశివారులో వరికోత కోస్తున్నారు. పరిశీలించేందుకు నలుగురు వెళ్ళారు. కాగా ఈ క్రమంలో గాలిదుమారం, వర్షం మొదలైంది. నలుగురు ఓ చెట్టు కిందికి చేరారు.అప్పుడే పిడుగు పడింది. నలుగురికి గాయాలయ్యాయి. అపస్మారకస్థితికి చేరారు. నలుగురిలో వినోద్ ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో 108 అంబులెన్స్ లో కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఇదిలా ఉండగా మంగయ్యబంజర్, పోకలగూడెం పంచాయితీల్లో ఉరుములు పిడుగులతో వర్షం పడింది. మండలకేంద్రం చంద్రుగొండలో ఎస్సీ కాలనీ శివారులో ఓ చెట్టుపై పిడుగు పడింది. ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు.

## గాలిదుమ్ము కు రేకులు లేచిపోయిన ఇళ్లు

### పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**బూర్గంపహాడ్ మే 02 (జనంసాక్షి)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మండల పరిధిలోని సారపాక భాస్కర్ నగర్ ఎస్టీ కాలనీలో రెండు రేకుల ఇళ్లు శనివారం గాలిదుమ్ము తో కూడిన వర్షానికి కూలిపోయాయి. భాస్కరనగర్ ఎస్టీ కాలనీలో పెట్టి మధు, హాయ్లాల రత్నం ఇంటి పైకప్పుతో ఉన్న రేకులు ఎగిరిపోవడంతో పాటు ఒక ఇల్లు రేకులతో సహా కూలిపోయింది. అకాల గాలిధుమారంతో కురిసిన వర్షంతో ఈ నష్టం జరగడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు.

**- పిడుగుపాటుకు వ్యక్తి మృతి..**
అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో మాజీ వార్డుమెంబరు సోడె గోపయ్య (50) తన చేసులో నువ్వులు వర్షానికి తడవకుండా ఆరబోస్తుండగా పిడుగుపడింది. దీంతో గోపయ్య అక్కడికక్కడే కుప్పకూలి మృతిచెందాడు. కుటుంబసభ్యులు గోపయ్య మృతదేహం వద్ద కన్నీరుమున్నీరుగా విలపించారు. అదేవిధంగా గ్రామంలో మరో పిడుగు కొబ్బరిచెట్టుపై పిడుగుపడి కాలిపోయింది.